మంత్రి కేటీఆర్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

బెల్లంపల్లి : కేటీఆర్ బహిరంగ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాసిపేట : దేవాపూర్ నుంచి కేటీఆర్ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

బెల్లంపల్లి, అక్టోబర్ 1: మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ జిల్లా పర్యటనలో భాగంగా మందమర్రిలో జరిగే భారీ రోడ్ షో, రామకృష్ణాపూర్‌లో బహిరంగ సభకు బెల్లంపల్లి నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఆదివారం ఉదయం క్యాంప్ కార్యాలయం నుంచి కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు.

కాసిపేట నుంచి..

కాసిపేట, అక్టోబర్ 1 : కాసిపేట మండలంలోని ఆయా గ్రామాల నుంచి మంత్రి కేటీఆర్ సభకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వాహనాల్లో తరలివెళ్లారు.

భారత జాగృతి బలోపేతానికి కృషి చేయాలి

- జాగృతి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి ప్రేమ్‌రావు

కాసిపేట : ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందిస్తున్న జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌రావు

కాసిపేట, అక్టోబర్ 1 : భారత జాగృతి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మంచిర్యాల జిల్లా జాగృతి అధ్యక్షుడు లింగంపల్లి ప్రేమ్‌రావు సూచించారు. ఆదివారం కాసిపేట మండల కేంద్రంలో భారత జాగృతి కాసిపేట మండల నూతన కమిటీని నియమించారు. ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా లింగంపల్లి ప్రేమ్‌రావు మాట్లాడుతూ నిజామాబాద్ ఎమ్మెల్సీ, భారత జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాలతో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనా ఆచారి సూచనలతో భారత జాగృతి బలోపేతంలో భాగంగా నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ జాగృతి ఆశయాలకు కృషి చేస్తూ మహిళా సాధికారతకు కృషి చేయాలని సూచించారు. ఈ కమిటీ రెండేళ్ల పాటు ఉంటుందన్నారు. భారత జాగృతి బెల్లంపల్లి నియోజకవర్గకన్వీనర్‌గా గంగాధర్ రాజ్‌కుమార్, కాసిపేట మండల అధ్యక్షుడిగా సోదారి సురేశ్, అధికార ప్రతినిధిగా దుర్గం శేఖర్, కోశాధికారిగా ఓరం కిరణ్, పీఆర్వోగా సిడాం గణపతి, కో కన్వీనర్లుగా చిక్రం రాందాస్, కనక వంశీ కృష్ణ, బింగి చందు, కార్యదర్శులుగా రత్నం అరుణ్, ఆడె శేఖర్, కాసిపేట మండల మహిళా అధ్యక్షురాలిగా పోలగాని గంగా, అధికారి ప్రతినిధిగా ఏల్పుల గంగ, కోశాధికారిగా పెద్దపల్లి శ్రీవాణి, పీఆర్వోగా అక్కెపల్లి తిరుమల, కాసిపేట జీపీ అధ్యక్షుడిగా రత్నం రాజన్న, ముత్యంపల్లి జీపీ అధ్యక్షుడిగా చింతల తిరుపతి, దేవాపూర్ జీపీ అధ్యక్షుడిగా రొడ్డ లక్ష్మిని నియమించారు.

ఊరూరా 'స్వచ్ఛతా హీ సేవ'

- శ్రమదానంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు
- పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

బెల్లంపల్లి : రోడ్డు ఊడుస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కమిషనర్ సమ్మయ్య

తాండూర్: తంగళ్లపల్లిలో..

బెల్లంపల్లి, అక్టోబర్ 1: ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ఆదివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా కాంటా చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంటా చౌరస్తా నుంచి మసీదు వరకు శ్రమదానంలో భాగంగా రోడ్లను ఊడ్చివేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద, డివైడర్లలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గెల్లి రాజలింగు, రాజనాల కమల, ఆస్మా, నెల్లి శ్రీలత, తుంగపల్లి సుజాత, కొక్కెర చంద్రశేఖర్, సూరం సంగీత, సురేశ్, మధు, సిబ్బంది, మెప్మా సిబ్బంది, ప్రజలు, విద్యార్థులున్నారు.

తాండూర్‌లో..

తాండూర్, అక్టోబర్ 1 : మండలంలోని ద్వారకాపూర్ గ్రామంలో సర్పంచ్ మాసాడి శారద ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. అవగాహన ర్యాలీ తీశారు. చెత్తను తొలగించడంతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించి ప్రజలకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేశ్ కుమార్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లిలో..

మండలంలోని తంగళ్లపల్లి హైస్కూల్ ఆవరణలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తాండూర్ శాఖ చీఫ్ మేనేజర్ దాముక ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ తీశారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు పాఠశాల ఆవరణలో పరిసరాలను శుభ్రం చేశారు. పాఠశాల సిబ్బంది, బ్యాంకు సిబ్బంది, సెర్ప్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సోమగూడెంలో..

కాసిపేట, అక్టోబర్ 1 : సోమగూడెం భరత్ కాలనీ గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. ముందుగా ర్యాలీ నిర్వహించి శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాయలింగు, స్థానికులు పాల్గొన్నారు.

తాండూర్: ద్వారకాపూర్‌లో స్వచ్ఛతా హీ సేవపై అవగాహన ర్యాలీ

కాసిపేట : సోమగూడెంలో పరిసరాలను శుభ్రం చేస్తున్న సర్పంచ్ ప్రమీలాగౌడ్, గ్రామస్తులు

నేడు జోనల్ స్థాయి ఆర్చరీ ఎంపిక పోటీలు

బెల్లంపల్లి, అక్టోబర్ 1: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 విభాగంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి ఆర్చరీ ఎంపిక పోటీలు సోమవారం ఖానాపూర్‌లో నిర్వహించనున్నట్లు కళాశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి బాబురావు తెలిపారు. ఇంటర్మీడియట్ చదువుతూ 19 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థులు ఈ పోటీలకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఖానాపూర్ గిరిజన సంక్షేమ వసతి గృహం వద్ద ఆర్చరీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి అంబేద్కర్ కు రిపోర్ట్ చేయాలని సూచించారు. విద్యార్థులు బోనఫైడ్, ఆధార్‌కార్డుతో ఉదయం 10 గంటలకు లోపు రిపోర్టు చేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8500147525ను సంప్రదించాలని సూచించారు.

కాసిపేటలో 'మేరా మట్టి, మేరా దేశ్' ర్యాలీ

కాసిపేటలో ర్యాలీ తీస్తున్న తపాలా శాఖ అధికారులు, స్థానికులు

కాసిపేట, అక్టోబర్ 1 : కాసిపేట మండల కేంద్రంలో ఆదివారం తపాలా శాఖ ఆధ్వర్యంలో అమరుల త్యాగాలకు గుర్తుగా మేరా మట్టి, మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ చేపట్టి అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ మట్టిని సేకరించారు. సేకరించిన మట్టిని దేశ రాజధానిలో నిర్మించబోయే నేషనల్ వార్ మెమోరియల్ సమీపంలో అమూత పొంగవన్ గార్డెన్ నిర్మాణానికి పంపనున్నట్లు పోస్టల్ అధికారులు తాజొద్దీన్, మధూకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడె బాదు, నాయకులు, పోస్టల్ సిబ్బంది భూమన్న తదితరులు పాల్గొన్నారు.

'అమ్మ ఒడి' ఆధ్వర్యంలో అన్నదానం

అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

బెల్లంపల్లి, అక్టోబర్ 1: అమ్మ ఒడి ఎన్జీవో అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద అన్నదానం నిర్వహించారు. దాత గందె జగ్గయ్య తృతీయ వర్ధంతిని పురస్కరించుకుని కుటుంబ సభ్యుల సహకారంతో భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి బ్రాంచ్ మేనేజర్ హన్మాండ్ల మధుకర్, సభ్యులు సువర్ణ, అమూల్య, తిరుమలాచారి, రంగ సురేశ్, ప్రభాకర్, యూసుఫ్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

తాండూర్ ఐబీలో ర్యాలీని ప్రారంభిస్తున్న ముస్లిం మత పెద్దలు

తాండూర్, అక్టోబర్ 1 : మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు మిలాద్ ఉన్ నబీ, గణేశ్ నిమజ్జన వేడుకలు ఒకే రోజు రావడంతో పలు ప్రాంతాల్లో ఇరు వర్గాల మత పెద్దలు, పోలీస్ అధికారులతో చర్చలు జరిపి మిలాద్ ఉన్ నబీ ర్యాలీలు అక్టోబర్ 1న నిర్వహించేందుకు నిశ్చయించుకున్న ప్రకారం ఆదివారం ముస్లింలు తాండూర్ జామా మసీదు నుంచి ఐబీ మసీదు వరకు ర్యాలీ తీశారు. అనంతరం ఐబీ మసీదు వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు